# అందమైన అద్దెఇల్లు

ఇచ్ఛాపురపు
జగన్నాథరావు



## "శుభలేఖలు చాలా అందంగా ఉన్నాయి" అనుకున్నాడు వాటిని మరోకసారి చూసుకుని అతను.

### ముఖ్యంగా తన పేరూ, తనది కాబోయే ఆమె పేరూను.

సా ర ధి

శ శి రే ఖ

ఆ పేరు అతనికి నచ్చింది పేరులోననేమి పెన్నిధి యున్నది ? అన్నది చక్కటి పేరుగల భార్యకి నోచుకోని కవి నిరాశావాదన మాత్రమే కాని మరొకటకాదు శశిరేఖ పేరులో నిజంగానే పెన్నిధి ఉంది ఆమె ఆస్తి అంతస్తు సరేసరి వాటికి తోడు ఆమె పేరు

శశీ !

రేఖా !

ఎలాగ పిలిచినా అందంగానే ఉంటుంది

అయినా ప్రారంభం కానున్న తమ సాంసారిక జీవితంలో ఎలాగ పిలిస్తే ఆమె సంతోషిస్తుంది ? ఈ ప్రశ్న ఆమెనే అడగాలి అనీ ఆమె కోరిక ప్రకారం చెయ్యాలనీ అతనికి చాలా రోజులనించి – శశిరేఖతో పరిచయం అయిన నాటినించి ఉంది క్రిందటిసారి ఆమెని కలుసుకుని, వాళ్ళ రెండో అంతస్థు బాల్కనీలో కూర్చున్నప్పుడు ఈ ప్రశ్న సారధి నాలిక చివరి దాకా వొచ్చి ఆగిపోయింది.

ఆ సాయంత్రం తాను ఆమె ఇంటికి వెళ్ళేడు రోజంతా నిద్రపోయి.

అతను వెళ్ళేసరికి లోపలినించి ప్రచండంగా సంగీతం వినిపిస్తోంది ఏదో హిందీ సినీమా పాట అతను గేటు తీసుకుని లోపలికి నాలు గడుగులు వేసేసరికి కుక్క కఠోరంగా మొరగడం మొదలుపెట్టింది

సారధికి కుక్కలకీ పడదు

ఆ మాట అంతకుముందు ఒకసారి శశిరేఖతో అన్నప్పుడు శశిరేఖ విరగబడి నవ్వింది . అప్పటికి తమమధ్య చనువు మొదలవుతోంది.

'ఆమె నవ్వకపోతే బాగుండును' అని తాననుకోవడం సారధికి కుక్క అరవుతో జ్ఞాపకం వొచ్చింది ఆమె నవ్వకపోతే అంత అందంగా ఉంటుందని కాదు కాని

ఆమె అయిదారు నిమిషాలపాటు నవ్వింది – కళ్ళవెంట నీరు వొచ్చేలాగ అతని కేమనాలో, ఏమనుకోవాలో తెలియలేదు కళ్ళు తిప్పుకున్నాడు

నవ్వు ఆగాక అయినా ఆ వినోదానికి కారణం ఆమె చెప్తుందని అతననుకున్నాడు. కాని ఆమె ఏమీ చెప్పలేదు – తరువాతి గంటలో, "కుక్కలకీ మీకూ పడదు !" అని చిన్న నవ్వుతో అని, దాని వెనకనే పెద్ద నవ్వు నవ్వడం తప్ప

ఆ తరువాత జరిగిన విషయాల ప్రభావంతో అతనింక కుక్కలని గురించి ఏమీ అనడం మానేశాడు అది 'సీమ' కుక్క అని శశిరేఖ రెండు మూడుసార్లు అతనితో అంది. కరవడానికి

సీమకుక్క అయితే ప్రత్యేకం గర్వించదగిన కారణం ఏమీ లేదని అతను అనుకున్నా ఆ ఆలోచనని సారధి బయటికి తేలేదు.

అందుకే అరుస్తోన్న కుక్క అతన్ని భయంతో ఆపివేసింది కాని, అదృష్టవశాత్తూ దానికి గొలుసు కట్టి ఉండడంవల్ల ఆ విషయం తెలుసుకోగానే సారధి ధైర్యంగా అడుగులు వేశాడు గుమ్మం ఎక్కేసరికి ఉధృతంగా సంగీతం

సారధి గదిలో అడుగుపెట్టి చుట్టూ చూశాడు ఎవ్వరూలేరు అంత పెద్ద ఇల్లయినా కాలింగ్‌బెల్ లేదు

మరో నిమిషంలో ఒక సర్వెంటు వొచ్చి అనుమానంగా అతన్ని చూసి, "ఏం కావాలండి?" అన్నాడు సారధి కూర్చోబోయి ఆగి, "అమ్మగారు " అన్నాడు



"ఏ అమ్మగారండి ?"

ఆ ఇంట్లో ఉన్నది ఒకే ఒక అమ్మగారు శశిరేఖ తల్లి ఆమె చిన్నతనంలోనే పోయింది

"శశిరేఖగారు "

"ఎందుకండి ?"

చాలా కోపం వొచ్చింది సారధికి తను, ఈ ఇంటి అల్లుడు కాబోతూన్న తాను, జవాబివ్వవలసిన ప్రశ్న కాదిది. కాని, వాడెవరో కొత్త నౌకరులా ఉన్నాడు ఖచితంగా చూస్తూ నిలబడ్డాడు — జానపద కథల్లో రాజకుమారుడి ఎదుట రాక్షసిలా

కాని, ఏం జవాబివ్వడం ? "ఈ ఇంటికీ, మీ యజమానికీ, కాబోయే అల్లుణ్ని, శశిరేఖకి కాబోయే భర్తని" అని చెప్పడానికి అతను సిగ్గుపడ్డాడు అవతలనించి మరో హిందీ పాట ఫుల్ వాల్యూమ్‌తో వొస్తోంది

ఇంతలో శశిరేఖ వొచ్చి, "అరే ! మీరా !" అంది

"అవును" అన్నాడు గొప్ప రిలీఫ్‌తో సారధి

"రాజ్ అరిస్తే ఎవరో అనుకున్నాను " అంది శశిరేఖ చేతి గడియారం సర్దుకుంటూ

అతనికి ఆ ఇంటికి కాల్‌బెల్ ఎందు కక్కరలేదో తెలిసింది.

"మిమ్మల్ని చూసి రాజ్ ఎందుకరుస్తాడు ?"

"తెలీదు "

ఆమె నవ్వబోయింది

సర్వెంటుని చూసి ఆగి, "పో" అంది మరోసారి అనుమానంగా చూసి వాడు వెళ్లిపోయాడు

లోపలినించి మరో హిందీ పాట వినిపిస్తోంది.

ప్రేమమీద పాట

"నాకా పాటమీద ప్రేమ" అంది శశిరేఖ

అతను కూర్చుని, చిరునవ్వు నవ్వేడు ఆమె అతనికెదురుగా కూర్చుని, "బాగుంది కదూ ?" అంది

"ఏమిటి ?"

"పాట "

"అవును" అన్నాడు సారధి సంశయిస్తూనే

"ఆ పాట, వినప్పుడల్లా మీరు జ్ఞాపకం వొస్తారు !"

"ఎందుకని ?"

శశిరేఖ నవ్వింది. మామూలుగా

"ఫరవాలేదు అంతగా" అనుకున్నాడు సారధి.

"మీరు మీరు " అంది శశిరేఖ

"ఏమిటి ? చెప్పండి" అన్నాడు సారధి

"నన్నింకా 'మీరు మీరు' అంటారేం ?" అంది శశిరేఖ

"మరి . " అన్నాడు సారధి —

"నువ్వనండి."

"నువ్వు . "

"అలాక్కాదు — పిలిచినప్పుడు . "

అలాటివన్నీ జీవితంలో మధురక్షణాలు కాబోయే అర్ధాంగిని పిలిచే తీరు బహువచనం నించి ఏకవచనానికి మారడం మరీ మధురమైన జ్ఞాపకంగా ఉండాల్సిన క్షణం

అప్పుడు అతని నాలికదాకా వచ్చింది 'నిన్ను శశీ అని పిలవనా ? రేఖా అనా ?' అని అనాలని

ఇంతలో సర్వెంటు పరిగెత్తుకొచ్చి, "చిన్నమ్మగారూ ! కుక్క కట్టు విప్పేసుకుందండీ !" అన్నాడు

"ఈ రాజా మరీ అల్లరి చేస్తున్నాడు !" అంటూ ఆనాడు శశిరేఖ లేచి వెళ్లింది ఆమె పది నిమిషాల తరవాత వొచ్చేసరికి అతనా ప్రశ్న వెయ్యలేకపోయాడు మూడ్ మారిపోయింది మళ్లీ అలాటి అదను రానూలేదు

అదంతా జ్ఞాపకం వొచ్చింది సారధికి

సరీగ్గా పది రోజుల తరవాత పెళ్లి

తనకీ, ఆమెకీ.

సారధికీ, శశిరేఖకీ

ఏభై శుభలేఖలు తనకి పంపిస్తూ "నీ మిత్రులకి పంపడానికి" అని తెలియజేశారు కంచుగంటగారు— అదే .. మామగారు. ఈ శుభలేఖలు ఆయన చాలా ప్రత్యేకంగా వేయించి ఉంటారు అందుకే అంత అందంగా ఉన్నాయి

శశిరేఖ .

చక్కటి పేరు

కాని — అతను మనస్సులో ద్వారాలకి వేసిన తెరలు జారిపోతున్నాయి

శశిరేఖ సౌందర్యవతి కాదు

ఆమె అందంగా ఉండదు తెల్లగా ఉన్నా, చూడ్డానికి బాగా ఉండదు

అలాగ ఎవరూ తనతో అనలేదు కాని తనకె అనిపిస్తుంది చేదు నిజం

"అందం కొరుక్కుతింటామా?"— నాన్న

"పిల్లకేం లోటు ? లక్ష్మిలాగ ఉంది"— వొదిన

"కన్ను వొంకరా ? కాలు వొంకరా ?"— అత్తయ్య

"పిల్లకేం ? నిక్షేపంలా ఉంది !"— అమ్మ

కాని .

ఏం ? అందంగా లేకపోతే ప్రేమించడానికి కుదరదా ? తెలుగు కథలూ, సినిమాలలోలాగ అందరూ అందంగానే ఉంటారా ? ఎక్కడ

ఉంటారు ? ఆత్మ సౌందర్యం ఉండాలి శశిరేఖకి అది లేదని ఋజువేమిటి ? ఉందనా ? ఆమె కోరి, ఏరి, తనని పెళ్లి చేసుకోవడమే దానికి ఋజువు !

"మా గొప్ప ఛాన్స్ బ్రదర్ !" అన్నారు స్నేహితులు

అవును ఆమెకి లక్షల కొద్దీ ఉంది ఆస్తి తనకి స్టేట్స్‌లో రిసెర్చికి వెళ్లే అవకాశం అట్నుంచి వాస్తే దేశానికి ఎంతైనా సేవ చెయ్యొచ్చును ఎప్పుడో కావలసిన చెల్లెలి పెళ్లి ఈసారి నిమిషాల మీద అయిపోతుంది తనకి అందమైన అమ్మాయి మాత్రమే కావాలని పట్టుపట్టి కూర్చుంటే, తన వాళ్ళకీ, దేశానికి, కొంత వరకూ, తనకే, ఈ ఉపకారాలన్నీ ఎలాగ జరుగుతాయి ?

ప్రమాదకరమైన మార్గాలలో సాగుతున్నాయి ఆలోచనలు సారధి దృష్టి మళ్లీ చేతిలో ఉన్న శుభలేఖల మీదికి తిప్పుకున్నాడు ఈ శుభలేఖ లెవరికి పంపాలి అని అతనంతగా ఆలోచించాల్సిన అవసరం లేదు ముప్పైరెండు చిరునామాలు నిన్న కాలేజీలో టైపు కొట్టే ఏర్పాటు చేసేవొచ్చాడు ఎల్లుండి వర్కింగ్ డే కాబట్టి ఆనాటికి సిద్ధంగా ఉంటాయి స్టాంపులు అతికించి పోస్ట్ చేస్తే చాలు

ఆ చిరునామాలలో మమతది లేదు —

ఊరిలోనే ఉన్న మమత కొద్దికాలం కిందటి దాకా తనని ఎన్నో ఊహా లోకాలలో విహరింపజేసి, కలలు కనిపించిన మమత

కలం తీసి, ఒక కవరుమీద ఆమె అడ్రస్ రాశాడు సారధి స్టాంపుకోసం చూశాడు కాని దొరకలేదు

అప్పుడతనికి ఆలోచన కొచ్చింది స్వయంగా వెళ్లి ఇస్తే ?

అతని మనసులో జరిగినదంతా ముల్లులాగ గుచ్చుకుంది ఆమెకి ఎదురుగా నిలబడి ఈ శుభలేఖ ఇస్తే ఆమె చూపు ఇంకా వాడి అయిన ముల్లులాగ గుచ్చుకుంటుంది కాని

ఎంత మభ్యపెట్టుకున్నా ఆమెకి తాను అన్యాయం చేశానన్న భావనని అతను ఇంక దాచుకోలేకపోయాడు కవరులో అందంగా ఒదిగి ఉన్న చక్కటి కార్డుమీద ఉండాల్సినది మమత పేరు— శశిరేఖ పేరు కవరుపైన కూడా ఉండవలసినది కాదు

రెండు నెలలేనా అయింది ఆమెని తన సహచారిణిగా జీవిత భాగస్వామినిగా ఉండమని అడిగి ?

"నేనా ?— మీరు హాస్యమాడుతున్నారా ?" అంది మమత

"ఏం ? నాకేం తక్కువ ? నీ పాటి నేనూ చదువుకున్నాను ! కాకపోతే కాకి ముక్కుకి దొండపండు అంటారు ఆ మాత్రం భరించలేనా ఏం ?" అన్నాడు సారధి సగం హాస్యంగానూ సగం గంభీరంగానూ

చాలా సేపు మమత మాటలాడలేదు

ఆమెమనసులో అందగాళ్లెవరెవరు మెదులుతున్నారోనని ఈర్ష్యతోనూ బాధతోనూ ఆలోచిస్తూ కూర్చున్నాడు సారధి పార్కులో ఎంతోమంది లేరు ఎండ తీవ్రంగా ఉంది. తన ముఖంనిండా చెమట ఉందనీ జిడ్డుగా కనిపిస్తున్నాననీ ఒక్కసారి గ్రహించుకుని అప్పటికే అసహ్యంగా తయారైన రుమాలుతో మరొకసారి ముఖం తుడుచుకుంటూనే ఈ అమ్మాయి ఇంత నీట్‌గా ఎలాగ ఉండగలుగుతుందోనని మరొకసారి ఈర్ష్య పడ్డాడు సారధి ఆమె కట్టిన చీర ఖరీదు అరవై కూడా ఉండదు కాని ఎంతో విలువైనదిగా కనిపిస్తుంది,

"మీ వాళ్లని అడిగారా ?" అంది మమత

"అడగడమేమిటి మమతా ? చెప్తాను ఎమ్మెస్సీ చేశాను— వయసు ఉంది అమ్మకొంగు చాటునా నాన్న వెనకాలా దాంగొనే భయంలేదు నాకు" అన్నాడు సారధి వాస్తవాలు అన్నీ మరచిపోయి ఆ క్షణం ఆమెని చేతులనిండా తీసుకోవాలనీ ఆమె కనిపించేంత చల్లగానూ ఉంటుందో లేదో గమనిచాలనీ— అలాటి ఆలోచనలు అతన్ని గిలిగింతలు పెట్టాయి సంవత్సరం సాన్నిహిత్యం తరవాత ఆమె తనకి అప్రసన్నలో ఉన్నపాటి చనువు ఇచ్చిందని అతను గ్రహించి ఎంతో సంతోషించాడు ఆమె తన ఇంట్లో తన భార్యగా మెలుగుతూ తనకి టీ ఇవ్వడమూ, తనకి టపలు అందించడమూ ఊహించుకుని సారధి ఎంతో సరదా పడిపోయాడు

"నిజమే మీరు చాలా ధైర్యం ఉన్నవాళ్లే మీరు ఇచ్చే ఉపన్యాసాలు చాలాసార్లు విన్నానుగా ! నీ విప్లవ కవితల కాగితాలూ చదివేను కాని రెండు చిన్న కులాలవాళ్ళు ప్రేమించుకుని పెళ్లి చేసుకుని నమ్మకన్నారు నేను పుట్టగానే మా నాన్న మళ్లీ పత్తాలేకుండా పరారీ అయ్యాడు మా అమ్మ ఈపాటి ఆస్తి ఎలాగ వెనకేసిందో ఎవరినడిగినా చెప్తారు" అంది మమత ఏమీ ఉద్రేకం చూపకుండా

"ఆ మాట చాలాసార్లు చెప్పేవు మమతా ! నీ తాతల నాటి నించీ నీ జీవిత చరిత్ర అంతా చెప్పేవు మీ అమ్మగారు ఏం చేశారో ఎందుకు చేశారో నాకు తెలీదు — కాని ఈనాడు ఆమె దైవభక్తి నీ మీద అనురాగము తప్ప ఇంకేమీ మనసులో లేని మనిషి " అన్నాడు సారధి ఉద్రేకంగా.

"కాని - మీ వాళ్ళకి అలాగ అనిపించక పోవొచ్చును మీది పల్లెటూరు మీ సంప్ర

## శ్రీ తాపీ ధర్మారావు కాలధర్మం

తెలుగు రచనలో కొత్త వొరవడిని నడకను సృష్టించిన రచయిత, పండితుడు శ్రీ తాపీ ధర్మారావుగారు తమ ఎనభై అరవ ఏట మే 8 వ తేదీన ఖైరతాబాదులో మరణించారు.

మదరాసులో విద్యాభ్యాసం కాగానే, రెండవ ప్రపంచ సంగ్రామంలో ప్రచార వ్యవహారాల అధికారిగా, తరువాత బొబ్బిలి రాజాగారికి కార్యదర్శిగా పని చేశారు.

శ్రీ ధర్మారావుగారి విజయ విలాస వ్యాఖ్యానానికి సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. శృంగేరి పీఠాధిపతి ఆంధ్ర భాషకు తాపీగారు చేసిన అవితర సేవకు సూచనగా 'ఆంధ్రవిశారద' బిరుద ప్రదానం చేశారు.

వీరికి ముగ్గురు కుమారులు, యిద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు తాపీ మోహనరావు మదరాసులోని 'సోవియట్ భూమి'లో పని చేస్తున్నారు. రెండవ తనయుడు ప్రముఖ దర్శకుడు తాపీ చాణక్య. మూడవ వారి పేరు అహోబలరావు.



వీరు 40 సినిమాలకు 'స్క్రిప్టు' రచించారు. ముఖ్యంగా 'మాలపిల్ల', 'రైతు బిడ్డ' చిత్రాలు ఆ రోజుల్లో ప్రజల్లో ఉత్తేజాన్ని, సంచలనాన్ని కలిగించాయి.

ఆంధ్రపత్రిక 25-5-73
సంచిత మంచి

దాయా లెలాటివో మీరే చెప్పేరు – "

"వాటిని మెచ్చుకుని కాదు మమతా! అసహ్యించుకుని ఆ మాట నీకూ తెలుసును ఈ బూజులు వొదలగొట్టడమూ, నీలాటి ఉత్తమురాలిని నా భార్యగా చేసుకోవడమూ మన ద్వారా జరిగితే నా కన్నా ఆనందపడేవాడెవడూ ఉండడు!" అన్నాడు సారధి

చిరునవ్వు నవ్వింది మమత

వెన్నెలలో మల్లెలు మందహాసం చేసినట్టు ఉంది ఎర్రటి ఆ పెదవుల వెనకాల తెల్లటి ముత్యాల సరాలు తనని వెక్కిరించినట్టు అయింది సారధికి ఆమెచుట్టూ రోజూ ఆశగా బాధగా నిర్విరామంగా తిరిగే ఎంతమందో సారధికి జ్ఞాపకం వచ్చారు వాళ్లందరితోనూ ఆమె హాయిగా మాట్లాడుతుంది రా స్కెల్స్! వాళ్లలో కొంతమంది తనకన్నా అందంగా ఉంటారు డబ్బుకూడా చాలా మందికి పుష్కలంగా ఉంది కాని మమత తనతోనే – తన ఒక్కడితోనే ఎప్పుడైనా పార్కుకి వొస్తుంది ఆ స్కవుండ్రల్స్ ఆమెతో గడిపిన గంటలనీ కుమ్మరించిన రూపాయిలనీ వర్ణిస్తూ అవన్నీ తన చెవిన పడేలాగ చూస్తారు "ముసలిదాని అందంచూసి ఇచ్చినదానితో మేడ కొనలేదు బ్రదర్! అందమంటే మమతది అన్నీ ఆ ఆ పిల్లవే! ఆమె ఒళ్లు " ఇలాగ సాగుతాయి వాళ్ల డర్టీ కబుర్లు సారధి అలాటి మాట లెప్పుడూ నమ్మడు ఆమె తనని ప్రేమిస్తూందనీ అందుకే వీళ్లందరికీ తుచ్ఛమైన జెలసీ అనీ అందుకే ఇలాగ తన కోరికలని నోటి దురద ద్వారా తీర్చుకుంటారనీ అతనికి తెలుసును. వాళ్లలాగ తాను మాటలాడక పోవడమూ తన సంప్రదాయమూ తన తెలివితేటలూ ఈ అందగత్తె తనని ప్రేమించడానికి కారణాలనీ అతనికి తెలుసును

మమత కళ్లెత్తి చూసింది

"మీకు చెల్లెళ్లు ఉన్నారు మీ వాళ్లకి ఆస్తి ఉంది " అంది

"ఆ మాత్రం నేను అర్థమవలేదా మమతా? నీకోసం నా వాళ్లనీ, ఆస్తినీ అన్నీ త్యాగం చేస్తాను నువ్వుంటే నాకింక ఏమీ అక్కర్లేదు నువ్వు లేకపోతే ఇవన్నీ ఎలాగా అక్కర్లేదు" అన్నాడు అంత గొప్ప విషయాన్ని అలాగ రచయిత మాటల్లో పెట్టగలిగినందుకు గర్వపడిపోతూ తన రచనలు అచ్చు కానందుకు అతనికి కోపం వొచ్చింది ముందరి రచన ఆమె కళ్లకి అంకితం ఇవ్వాలి అలాగ – వరుసగా–

"చీకటి పడుతోంది ఇంక వెడదాం" అంది మమత లేస్తూ సూర్యాస్తమానానికింకా గంట ఉంది కాని ఆమె లేవగానే ఆ పార్కులో చీకటి పడినట్టే అయిపోయింది

"నేనడిగినది– ఏమన్నావు? నిన్ను తలుచుకుంటూంటే నిద్రరాదు " అన్నాడు కవిత్వంలో తేలిపోతూనే ఆమె పక్కన నడుస్తూ

"నన్ను ఆలోచించుకోనివ్వండి " అంది

"ఎప్పటి దాకా ? "

"మళ్లీ కలుస్తాంగా ? చెప్తాను"

"అదెప్పుడు ?"

"వొచ్చే ఆదివారం నాలుగ్గంటలకి ఇక్కడికి రండి " అంది మమత

"అప్పటిదాకా ?"

"బాగా చదవండి విప్లవాలకీ తిరుగుబాటులకీ చేతిలో డబ్బు ఉండాలి మీరు ఆర్జించాలింటే పరీక్ష బాగా రాయాలి కదా!" అంది మమత నవ్వుతూ టాక్సీలో కూర్చుని చెయ్యి ఊపి ఆమె వెళ్లిపోయింది

సారధి కాళ్లీడ్చుకుంటూ బస్‌స్టాండుకి నడిచి గంటసేపు ఎదురు చూసి బస్ ఎక్కి హాస్టల్ చేరేసరికి రాత్రి ఎనిమిదయింది మమత బి ఏ పరీక్షలు నిన్నటితో అయాయి ఎల్లుండి నించి సారధి పరీక్షలు

బాగానే రాశాడు శనివారం వించీ ఆదివారం కోసం చూస్తూ గడుపుతూంటే టెలిగ్రామ్– నాన్న వొస్తున్నాడని మర్నాడు ఉదయం

(ఇంకా ఉంది)

## ఆంధ్రపత్రిక 1917 ఏప్రిల్ 25 సంచికలో ఒక ప్రకటన

ఆంధ్ర రాష్ట్రముకొరకు ప్రత్యేకముగ తయారుచేయబడిన

"ఆంధ్రశిగరెట్లు"

334 (కోడిపుంజు మార్కు గలవి)

ఈ సిగరెట్లు ఆంధ్రరాష్ట్రమున పెరిగిన మేలైన పొగాకుచే ఆంధ్రులగు మావలన తయారుచేయబడి, అనేకులచే మెప్పొందబడినవి, కావున వీనిని ఆంధ్రరాష్ట్రీయులగు మీరందరు అభిమానించి, ఉపయోగపరచి గుణాగుణముల నరసి, మీ స్నేహితులకును పరిచితులకును దెల్ప ప్రార్థితులు. ఈ క్రింది అడ్రస్సుకు వ్రాసిన వివరములు తెలియనగును.

యూనివర్సల్ టుబాకో కంపెని,

6, జనరల్ పీటర్సురోడ్, మౌంటురోడ్ పోస్టు, మదరాసు.



# అందమైన అద్దె ఇల్లు

ఇచ్ఛాపురపు జగన్నాథరావు



రైలు దిగి నాన్న, వెనకాల అమ్మ, వొదిన, అత్తయ్య...

అతను తెల్లబోయాడు. "పెళ్ళిగాంలో.." అని నసిగాడు.

"మాటకి రూపాయిచ్చి అందరి పేర్లూ అందులో ఇరికించమంటావుట్రా? — పద. బాబాయిగారి ఇంటికెడదాం — రెండు రిక్షాల్లో అయిదుగురం పట్టేస్తామేమో చూడు" అన్నాడు నాన్న.

"మరో పది పయిసలిస్తే సరీ!" అంది అత్తయ్య.

"మీరు వెళ్లండి — హాస్టల్లో పని ఉంది. ఆ తరవాత వొస్తాను" అన్నాడు సారధి. మమత అతని గుండెలనిండా ఉంది. వీళ్లని చూస్తోంటే భయం వేస్తోంది.

భళ్లున నవ్వింది వొదిన రైలింజను కూతలాగ.

"పెళ్లివారింటికి వెళ్లేలోపున వొస్తావా? మరిచిపోతావా?" అంది.

సారధి తెల్లబోయి చూశాడు.

"భోజనం టైముకి బాబాయ్‌గారి ఇంటికి రారా! నాలుగ్గంటలదాకా కబుర్లు చెప్పుకుని నాలుగున్నరకి బయిలుదేరుదాం. వాళ్లు రెండు కార్లు పంపుతారటలే. పద హాస్టలుకి వెళ్లు — మేము రిక్షాలు చూసుకుంటాం" అన్నాడు నాన్న. 'తాంబూలాలిచ్చేశాను — తన్నుకుఛావండి" అని ఆయన వేరే అనక్కరలేదు. ఆ రకం మనిషి.

పిల్లని చూసి నచ్చలేదంటే సరిపోతుంది అని సంతృప్తిపడ్డాడు సారధి. టోయోటా

## (గత సంచిక తరువాయి)

కారులో దిగి చలవరాతి మెట్లు ఎక్కి ఎయిర్ కండిషన్ చేసిన గదిలోకి వెళ్లి కూర్చునేసరికి అతని ఆలోచనలన్నీ చెల్లాచెదరయిపోయాయి. ఈ గదిలో మమతతో... అన్న ఆలోచన "ఏమయ్యా? ఎమ్మెస్సీ బాగా చేశావా? ఫస్టు వొస్తుందా? అమెరికాలో రిసెర్చి చెయ్యాలంటే భయంలేదు కద?" అంటోన్న ఆ కాబోయే మామగారి కంచుగంట గొంతుకలో కరిగిపోయింది. ఆయన ముఖం వికారంగా ఉంది కాని ఆ ఠీవి ముందూ గొంతుక వెనకా నాన్న కూడా ముడుచుకుపోయాడు. రాణీలాగ వొచ్చింది శశిరేఖ. అందరివేపూ ఒకసారి చూసి రాజకుమార్తిలాగ కూర్చుంది. మెడలో వజ్రాలు మెరిసిపోతున్నాయి.

ఆ మధ్యాహ్నం భోజనం సరిగా చెయ్యలేదు సారధి.

నలుగురు బేరర్లు ఒక్కొక్కరికీ స్వీట్లూ కారాలూ తెచ్చి ఇచ్చేస్తున్నారు. సారధి వాళ్ళతో బాటే ...

"అబ్బాయికి నీ మ్యూజిక్ కలెక్షన్ చూపించమ్మా!" అన్నారు కంచుగంటగారు. చేతులెక్కడ కడుక్కోవాలో తెలీక దిక్కులు చూస్తూంటే బేరర్ నాప్‌కిన్ అందించాడు. దానికి చెయ్యి తుడిచేసుకోవడమేనా అన్నంత తెల్లగా మెత్తగా శశిరేఖ లాగ ఉందది. జేబులోని కర్చీపు తియ్యబోయి, మానేసి చివరకి భయపడుతూనే చేతులు తుడుచుకుని కాఫీ తాగకుండానే శశిరేఖ వెనకాల మేడ మీదికి నడిచి వెళ్ళి ఆమె చూపించిన కుర్చీలో కూర్చుని ఆమె ప్రశ్నకి సమాధానంగా హిందీ పాటలంటే తనకి చాలా ఇష్టమని చెప్పి అమెరికా అంత గొప్ప దేశం లేదని అంగీకరించి అక్కడ చదువుకోవడం అంత అదృష్టం కూడా లేదని శశిరేఖ చక్కటి అమ్మాయి అని ఆమె ప్రశ్నకి జవాబిచ్చేసరికి కాఫీ వొచ్చింది. హిందీ పాట వింటూ గది అందాలనీ లోపలి ఆస్తులనీ, వాటికి ఏకైక వారసురాలినీ చూస్తూ అంత అమాయకురాలినీ తన మీద ఆశలు పెట్టుకున్న చిన్న దానినీ అన్యాయం చెయ్యడం న్యాయం కాదేమోననే ఆలోచనలో పడుతూంటే అతనికి కింద నించి పిలుపు వొచ్చింది. అమ్మా నాన్నా అత్తయ్యా వొదినా కంచుగంటగారికీ వొదిగి నిలబడ్డ బేరర్లకీ చిన్న అరుపు అరుస్తూన్న కుక్కకీ మాటమాటికీ దణ్ణాలు పెట్టేస్తున్నారు. గేటు దగ్గర ఘూర్కా సలామ్ చేస్తే వాళ్లంతా మళ్ళీ దణ్ణాలు పెట్టేశారు. బాబాయ్‌గారి ఇంటికి చేరేక, "ఓహో! ఏమి ఆస్తి! ఏమి ఆస్తి! ఆ హొందా ఏమిటే! ఆ దర్జా ఏమిటే! అసలది ఇల్లేనా లేక సినిమా సెట్టింగా! ఆఁ?" అంది అత్తయ్య వొదినతో. వొదిన ఏమీ అనలేదు. తన లోటి కోడలు గురించి ఆలోచిస్తోందికామోను.

బాబాయి సిగరెట్ వెలిగించి "సారథీ! పిల్ల ఎలా ఉందోయ్?" అన్నాడు. అతనివన్నీ మరీ పాడు బుద్ధులు అంటాడు నాన్న. వేరే శాఖవారి అమ్మాయిని కట్నం లేకుండా పెళ్లి

ప్రేమ దీపిక
నవలా రచయిత్రి
యద్దనపూడి
సులోచనా
రాణి
సరికొత్త నవల
ఋతువులు
నవ్వాయి
రూ. 20/-
చదివారా?
చదవకపోతే వెంటనే
_కొని చదవండి
"మళ్ళీ మళ్ళీ చదవాలనిపించే
నవల కాబట్టి అరువు తెచ్చు
కోకండి! అరువు ఇవ్వకండి!"
ఇది ఎమెస్కో వారి ఉవాచ
ఆంధ్రప్రదేశ్
బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతిరోడ్,
సికింద్రాబాద్ - 500 003...

## అందమైన అద్దె ఇల్లు

చేసుకోవడమేకాదు, ఆమెని ప్రేమించి పెళ్లి చేసుకోవడమేకాదు, పెళ్లి చేసుకునికూడా ప్రేమించడమూ మాత్రమేకాదు, వాళ్ళిద్దరూ నువ్వంటే నువ్వని పేర్లుపెట్టి పిలుచుకుంటారు ఈనాటికీ! ఛీ! పాడు! అంటుంది అమ్మ. సిగ్గు లేకపోతేసరి అంటాడు నాన్న.

"పిల్లకేంలోటు? మహాలక్ష్మిలాగ ఉంది"— వొదిన.

"అందంగా ఉందా ?" అన్నాడు బాబాయ్ పిన్నివొంక చూస్తూ.

"అందం కొరుక్కుతింటామా?" అన్నాడు నాన్న అమ్మవంక చూస్తూ.

"అంటే — పిల్ల... అంత బాగాలేదన్న మాట" అన్నాడు బాబాయ్.

"పిల్లకేం ? నిక్షేపంలా ఉంది" అంది అమ్మ.

"కన్ను వొంకరా ? కాలు వొంకరా ?" అంది అత్తయ్య.

సారధికీ అలాగే అనిపించింది. ఏదో వాళ్లకి చెప్పాలని ఉంది అతనికి. కాని అతన్ని ఎవరూ అడగలేదు. అతనికి కలిసివొచ్చిన అదృష్టాన్ని అందరూ పొగిడేస్తున్నారు. సారధికి శశిరేఖమీద క్రమంగా ఆ సాయంత్రానికి కొత్త భావన కలిగింది.

పెళ్లి నిశ్చయం అయింది.

ముహూర్తం నిశ్చయం అయింది.

సారధి రాకపోకలు సాగించాడు ఆ ఇంటికి. సెలవులిచ్చిన సాయంత్రం రైలెక్కే రూలు సడలించి అక్కడే ఉండడానికి నాన్న దయతో అనుమతించేరు. అన్నయ్య ఈ పెళ్లి పనులన్నీ తనమీద వేసుకున్నాడు. తన రెండు ఎకరాల లోనూ చెరుకు వేశాడుట. కంచుగంటగారు సుగర్ మిల్లో డైరెక్టరు.

శుభలేఖలు అచ్చుఅయాయి.

పెళ్లి చూపుల సాయంత్రం — మమతని కలుసుకోవాల్సిన సాయంత్రం...తరువాత వరసగా చాల సాయంకాలాలు గడిచిపోయాయి.

శుభలేఖ ఎంతో బాగుంది.

సారధి ఆలోచనలలోనించి బయటపడ్డాడు. మమతని కలుసుకుని క్షమాపణ చెప్పాలనే మాట అతన్ని గదిలో నిలవనివ్వలేదు. ఆమెని ఒకసారి చూడాలనీ అతనికి కోరికగా ఉంది. ఆ చిరునవ్వు ఈ రోజు కనిపించదు — కాని ఆ ఒక్క సాయంత్రమూ ఆమె ఎర్రటి తడికళ్లు మళ్లీ కనిపించకుండా ఉంటే బాగుండును.

ఆ ఆదివారం తరవాత ఒకసారి ఆమె ఇంటికి వెళ్లేడు.

తనని చూస్తూనే ఆనందంగా ఆహ్వానించింది మమత. కూర్చోబెట్టి చల్లటి నిమ్మకాయ రసం తెచ్చి ఇచ్చి అతను తాగడం అయాక,

"నా మీద కోపం పోయిందా ?" అంది తియ్యగా, బాధగా.

"నీ మీద — నాకు కోపంలేదు మమతా !" అన్నాడు సారధి ఆమె ఏమంటుందో అర్థంకాక.

"మీరు నిజంగా మంచివారు !" అంది మమత.

"అంతగా పొగడకు ! నేను — " అన్నాడు ఆగిపోతూ అతను. ఉపోద్ఘాతం లేకుండా తన పెళ్లి మాట చెప్పెయ్యాలని అతను ప్రయత్నం చేశాడు. కాని, అలాగ చెయ్యలేకపోయాడు.

తేలిగ్గా నవ్వి, "మీ సంగతి మీకు తెలీదు లెండి !" అంది మమత. ఆ అందమైన నవ్వు మళ్లీ అతనిలో పాత కోరికలని రేపింది. చేతుల నిండా ఆమెని తీసుకోవాలనీ మనసునిండా ఆమెని దాచుకోవాలనీ.

"నీకు తెలుసునా ?" అన్నాడు సారధి తెలివిగా.

"నాకు తెలుసును బాబూ ! ప్రసాదం తీసుకో" అంటూ అప్పుడేలోపలికొచ్చిన వాళ్ళమ్మ తన చేతిలో ప్రసాదం పెట్టింది.

"ఏమిటండీ ?" అన్నాడు ప్రసాదంనోట్లో వేసుకుంటూ.

"మీకు మంచి సంబంధం వొచ్చి పెళ్లి ఖాయం అయిందిట కదా ! అమెరికా వెళ్లి చదువుతారటగదా !" అంది ఆవిడ.

ప్రసాదం సారధి గొంతుకలోనే ఉండిపోయింది.

మమత ఇందాకా నవ్విన చిరునవ్వు జ్ఞాపకం వచ్చి చెమటలు పోశాయి. మంచినీళ్లు తెచ్చి ఇచ్చింది అమ్మాయి. తల్లి లోపలికి వెళ్లిపోయింది.

ఎలాగో తేరుకుని, "నీకిదంతా తెలుసా ?" అన్నాడు సారధి.

మమత మాటలాడలేదు. ఆమె కళ్లు ఎర్రబడ్డాయి. నిప్పుల్లాగా లేవు— అప్పుడే నీటిలోంచి తీసిన ఎర్రటి కలువల్లాగ ఉన్నాయి.

"సారీ మమతా !" అన్నాడు సారధి ఇంకేమీ అనలేక.

"ఎందుకని?— మనం వాగ్దానాలు చేసుకోలేదు. నిజానికి— మీరు అడిగారు. నేను సరే అనలేదు. సారీ ఎందుకని ?" అంది తడి గొంతుకతో మమత.

"నీలాంటి అమ్మాయిలు చాలా తక్కువ మంది ఉంటారు" అన్నాడు సారధి సిన్సియర్‌గా. ఆమె అతన్ని దులిపి వొదలనందుకు అతనికి చాలా రిలీఫ్‌గా ఉంది.

"మీలాంటి మంచివారూ తక్కువే" అంది మమత కళ్లు తుడుచుకుంటూ. వాటిలోని ఎరుపు క్రమంగా తగ్గాక స్థిరమైన గొంతుకతో "మీకు అన్ని అదృష్టాలు కలగాలని కోరుకుంటాను... ఆ కోరికే మీ పెళ్ళికి కానుక"

అంది మమత.

సారథి తన చుట్టూ చూశాడు.

ఇల్లంతా ఎప్పటికన్నా చాలా నయంగా ఉంది. కిటికీలకి ఖరీదైన కర్టెన్లు. ఫర్నీచరు చాలా వరకూ మారిపోయింది. కాళ్ల కింద లేత నీలిరంగు తివాసీ.

"నేను వెళ్లివొస్తాను... నువ్వు నా పెళ్లికి వొస్తే పూర్తిగా నన్ను క్షమించేవని నమ్ముతాను" అన్నాడు సారథి.

"పిలిస్తే తప్పక వొస్తాను... ఆ అదృష్టవంతురాలిని చూడాలని ఉంది ! ఆడదాన్ని కదా!" అంది మమత గదిలో దీపాలు వెలిగిస్తూ. నెల రోజుల కిందటి అందవికారంగా ధూళి నిండిన బల్బులు కావు... ఫేన్సీ దీపాలు.

"నిన్ను పిలవకుండా ఉండగలనా మమతా!" అన్నాడు సారథి బాధపడుతూ. తన విషయం తెలిశాక ఉన్న డబ్బు ఇంటి మీద పెడుతున్నారనీ బహుశా ఇల్లు పెద్ద ధరకి అమ్మడమో పెద్ద అద్దెకి ఇవ్వడమో చేస్తారనే ఆలోచన అతనికి మెరుపులాగ వొచ్చింది.

"థేంక్స్! ఆ ఆదివారం— నేను రానందుకు మీరు కోపగించుకునిఉంటారనుకున్నాను. నిజంగా నేను రావాలనుకున్నాను. కాని ఏ నిర్ణయానికీ రాలేకపోయి ఇంట్లోనే ఉండిపోయాను. మీరు బాధపడి ఉంటారు. క్షమించండి " అంది మమత.

"బాధపడకు మమతా !— నీ మీద కోపం లేదు . నీకు నాకన్నా మంచివాళ్ళూ అందమైన వాళ్లూ ఎవరో దొరుకుతారు... దైవ నిర్ణయం అది" అన్నాడు సారథి వెళ్లిపోతూ.

ఆ ఒక్క సాయంత్రం, ఆ ఎర్రటి కళ్ళు ఆ మరపురాని అందం... వీటన్నిటినీ శశిరేఖ తన పాటల వాల్యూమ్‌లోనూ నవ్వుల్లోనూ రాజీ అని పిలవబడే కుక్క అరుపుల్లోనూ మరుగుపరిచింది— ఈ సాయంత్రందాకా.

వాటిలోనే మరుగుపడిన మరో విషయం ఆ ఆదివారం మమత పార్కుకి రాలేదని చెప్పినప్పుడు సారథి ఏమీ అనకపోవడం.

రిక్షాలో సారథి బయలుదేరేసరికి ఆరుగంటలయింది. ఇటుపైని బస్‌లో పోకూడదని అతను ఆ రోజే నిర్ణయం చేసుకున్నాడు. రాబోయే రోజుల్లో కారులో తప్ప తిరగడానికే కుదరదు. రిక్షాలో ఎక్కడంకూడా ఒక సరదాయే. నాన్న నిన్ననే రెండు వొందలు మని ఆర్డరు పంపించేడు — తాను అడగకుండానే.

మమత ఇంటికి చేరేసరికి చీకటి పడబోతూ ఉంది.

రిక్షా దిగి కొంచెం దూరం నడిచి ఆమె ఇల్లు చేరేడు. సంజ వెలుతురులో ఆ ఇల్లు కొత్తగా కనిపించింది. బయట రంగులు వేశారు.

రోడ్డుకి ఇవతల నిలబడి సారథి ఆమె ఇంటివైపు చూశాడు. మేడమీద గదిలో అప్పుడే ట్యూబులైటు వేశారెవరో. చాలాసార్లు ఆ ఇంటికి వెళ్లినా ఎప్పుడూ సారథి మేడమీదకి వెళ్లలేదు. ఈరోజు మమత తనని అక్కడకి పిలిస్తే బాగుండును అనిపించింది అతనికి. ప్రహరీ గోడకి కూడా సున్నాలు కొట్టేరు. అదీ ఆశ్చర్యం కలిగించింది సారథికి. ఇంతకుముందు కుష్టు బొల్లి వ్యాధులనించి కుమారి నటించిన మహా సినిమాదాకా అన్నిరకాల వ్యాపార ప్రకటనలతోనూ ఆ ఇల్లు అసహ్యంగా ఉండేది. ఇవేళ ఆ గోడ ఎంతో శుభ్రంగా ఉంది.

మమత ఇంట్లో ఒక్కొక్క దీపమూ వెలుగుతూంది.

సారథి రోడ్డు దాటేందుకు అడుగు వెయ్యబోతోంటే ఒక కారు వచ్చి ఆ ఇంటి ముందు ఆగింది. అందులో నించి ఒక యువకుడు దిగి అటువెళ్లి కారు తలుపు తెరిచాడు.

మమత దిగింది.

గేటు తెరుచుకుంది. వాళ్లిద్దరూ లోపలికి వెళ్లిపోయారు. వాళ్ళు చేతులు పట్టుకుని వెళ్లినట్టు ఆ మసక చీకటిలో కనిపించింది సారథికి. కారు నెమ్మదిగా వెళ్లిపోయింది. గేటు వెయ్యడానికి కాకీబట్టలలో ఉన్నవాడు వొచ్చాడు. తన పని చేసుకుని కనిపించకుండా వెళ్లిపోయాడు. వాచ్‌మన్ కూడా అన్నమాట !


అడుగు వెనక్కివేసి పేవ్‌మెంట్ మీద నిలబడ్డాడు సారథి.

అతనికి విపరీతమైన కోపం వొచ్చింది.

అంటే, మమత తనని మోసం చేసిందన్న మాట.

ఈ ఇంటికి కొత్త అందాలు అందుకేనన్న మాట !

రాస్కెల్ ! ఆడవాళ్లని నమ్మకూడదు. ఎంత అమాయకురాలి లాగ నటించింది ! నయమే ! తానా బురదలో ఇరుక్కోలేదు !




పది అడుగులునడిచి సారథి రిక్షాఎక్కాడు.

"ఎక్కడికి ?" అన్నాడు రిక్షావాడు.

శశిరేఖ ఇంటి చిరునామా చెప్పేడు సారథి.

"రెండున్నర" అన్నాడు రిక్షా మనిషి.

"రెండు" అన్నాడు సారథి.

"రెండుం పావలా."

"రెండు— అంతే."

రిక్షా సాగింది. సారథి మళ్లీ ఆలోచనలలో పడ్డాడు. అందమైన అమ్మాయిలకి అందమైన మనసులుంటాయని నమ్మడంలో తన తెలివిలేమిని అతను నిందించుకున్నాడు.

తనకీ మమతకీ స్నేహం గురించి శశిరేఖకి తెలిస్తే ?

అతను చాలా భయపడ్డాడు. కంచుగంటగారు ఏమైనా చెయ్యగల సమర్థుడు ! అదీకాక శశిరేఖది చాలా మెత్తటి మనసు... ఆమెని బాధపెట్టకూడదు.

ఆలోచించినకొద్దీ అతనికి శశిరేఖ అందంగా కనిపించసాగింది. ఆమెకి ఏమి తక్కువ అని ? ఎంత సరదాగా మాట్లాడుతుంది ! తానంటే ఎంత అభిమానం ! రోజూ కనిపించాలంటుంది.

రిక్షాని పంపించి అతను లోపలికి వెళ్లేడు. ఘూర్కావాడు భక్తితో గేటుతీశాడు. రాజీ అరుపులు మొదలుపెట్టేడు. ఫరవాలేదు — గొలుసు కట్టిఉంది. సారథి ముందుకి సాగేడు. మీదనించి పెద్ద వాల్యూమ్‌లో డిస్కో పాట వొస్తూంది.

అప్పుడు గమనించాడు సారథి తన చేతిలోని శుభలేఖని.

అది చూస్తే శశిరేఖ ఏమంటుంది ?

తొందరగా కార్డు బయటికి తీసి కవరు చింపి చాలాముక్కలు చేసి ఎక్కడ పడవేయాలో తెలియక జేబులో దాచుకున్నాడు.

శశిరేఖ తలుపుతీసి, "మీ కోసమే చూస్తున్నాను ... కొత్త రికార్డులు తెచ్చేను. ఆలశ్యమైందేం ? చేతిలో ఆదేమిటి ?" అంది.

శుభలేఖ చూపించాడు.

"పెళ్లికి పిలవడానికి వొచ్చారా ?" అంది శశిరేఖ.

"అవును. మీరు తప్పకుండా రావాలి" అన్నాడు సారథి తన సమయస్ఫూర్తికి సంతోషపడిపోతూ.

"ప్రయత్నిస్తాను" అంది శశిరేఖ అతని చెయ్యి పట్టుకుని మేడమీదకి తీసికెడుతూ. ఆమె తెగ నవ్వేస్తోంది ఆ జోకుకి. మీదనించి పాటల శబ్దాలలో కిందని అరుస్తున్న రాజీ అరుపులూ, ఆమె నవ్వూ కలిసిపోయాయి.

మెట్లమీద పరచిన తివాసీ మెత్తగా ఉంది.

దానిమీద సారథి గర్వంగా అడుగులువేస్తూ మమతని పూర్తిగా మరిచిపోయాడు. తన భార్యని రేఖా అని పిలవాలని కూడా అతను నిర్ణయించుకుని సంతృప్తి పడ్డాడు. ★